క్లుప్తంగా

భూమాతను కాపాడుకుందాం

పెళ్లకూరు: భూమాతను కాపాడుకుందామని పెళ్లకూరు జెడ్పీ హైస్కూలు ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు. ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా శనివారం పెళ్లకూరు జెడ్పీ హైస్కూలులో ఓజోన్‌డే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ఓజోన్‌డేపై చిత్రలేఖనం, వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు మునికృష్ణయ్య, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలి

ఓజిలి: వర్షాకాలంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఈఓపీఆర్డీ మోహన్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పంచాయతీల్లో పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మురుగు కాలువల్లో పూడిక తీసి బ్లీచింగ్ చల్లించాలన్నారు. తడి, పొడి చెత్త వేరు చేసి చెత్త సంపద కేంద్రాలకు తరలించాలని తెలిపారు.

పేదల సంక్షేమమే లక్ష్యం

సైదాపురం: నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని జేసీఎస్ మండల కన్వీనర్ ఎం రవికుమార్‌యాదవ్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలోని మన్నారపు సిద్దయ్య కాలనీలో శనివారం పక్కాగృహాల నిర్మాణాలకు సర్పంచ్ వీ శారద ఆధ్వర్యంలో భూమిపూజ చేశారు. వారు మాట్లాడుతూ మండలానికి కొత్తగా 800 పక్కా గృహాలు మంజూరయ్యాయన్నారు. నిర్మాణ పనులు కూడా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఏఈ భాస్కర్, ఉపసర్పంచ్ శివకుమార్, నేతలు రమేష్ , ఈశ్వరయ్య పాల్గొన్నారు.

నిబంధనలను పాటించండి

సూళ్లూరుపేట: వినాయకచవితి సందర్భంగా గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసే ఉత్సవాల కమిటీల సభ్యులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని నాయుడుపేట డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. సూళ్లూరుపేట పట్టణంలో గణేష్ విగ్రహాలను ఏర్పాటు ఉత్సవ కమిటీ నాయకులు, సభ్యులతో శనివారం పోలీస్‌స్టేషన్‌లో సమావేశం నిర్వహించారు. ఎస్ఐ రవిబాబు పాల్గొన్నారు.

జేసీఎస్ కర్నూలు జిల్లా కోఆర్డినేటర్‌గా శ్రీనివాసులురెడ్డి



ఓజిలి: మండలంలోని కురుగొండ గ్రామానికి చెందిన జీ శ్రీనివాసులురెడ్డిని జగనన్న సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల విభాగం కర్నూలు జిల్లా కోఆర్డినేటర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీలో కష్టపడి పనిచేసే వారికి సముచితస్థానం దక్కుతుందన్నారు.

నగదు పంపిణీ

నాయుడుపేటటౌన్: మండలంలోని కొత్త బీడీ కాలనీకి చెందిన ఏ వెంకటేశ్ భార్య రత్నకు శనివారం వైఎస్సార్ బీమా నగదును కౌన్సిలర్ సుమ అందజేశారు. ఏ వెంకటేశ్(49) మృత్యువాత పడ్డాడు. దీంతో శనివారం ఆర్ఐ ఆనంద్, సచివాలయ వెల్ఫేర్ కార్యదర్శి శ్రీదేవి బీమా నగదు రూ.10 వేలు నగదును మృతుని భార్య అందించారు. నాయకులు జీ సునీల్ పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

సూళ్లూరుపేట రూరల్: వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఏపీబీ మండల చైర్మన్ ఎం. దేవేంద్రర్‌రెడ్డి తెలిపారు. సూళ్లూరుపేట మండలంలోని మంగానెల్లూరు, మంగళంపాడు, కోటపోలూరు-1, కోటపోలూరు -2 సచివాలయాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లకు శనివారం అవగాహన కల్పించారు. నేతలు చంద్రశేఖర్‌రెడ్డి, మనోజ్ నాయుడు, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

గడప గడపలో సంక్షేమం



లబ్ధిదారుకు బుక్‌లెట్ అందజేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరిరూరల్: నవరత్న పథకాలతో గడప గడపకు సంక్షేమం చేరుతుందని, దీంతో అన్ని వర్గాల ప్రజల్లో సంతోషం వ్యక్తం చేస్తున్నారని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మున్సిపాలిటీలోని ఒకటో వార్డు బంగారుపేటలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నేదురుమల్లి సంక్షేమ పథకాలు అమలవుతున్న తీరుపై ఆరా తీశారు. నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో కని, విని ఎరుగని రీతిలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్ భానుప్రియ, పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, వైస్ చైర్మన్ బాలయ్య, న్యాయవాది ఎల్ కోటేశ్వరరావు, వార్డు కౌన్సిలర్ పీ సుబ్బారావు, ఏ శంకరయ్య, వహిద, నేతలు వలికల కృష్ణయ్య, వీవర్స్ సొసైటీ అధ్యక్షులు శివకుమార్, మేకల శ్రీనివాసులు, సచివా లయం కన్వీనర్ రామలింగమ్మ, నాగరాజు, కాట య్య, గణేష్‌రెడ్డి పాల్గొన్నారు.

పరిశుభ్రతపై ప్రత్యేక చొరవ చూపాలి

వెంకటగిరి మున్సిపాలిటీలో పారిశుద్ధ్యంపై సచివాలయం అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. స్థానిక నేదురుమల్లి నివాసంలో శనివారం అధికారులతో సమావేశం నిర్వహించారు. నేదురుమల్లి మాట్లాడుతూ తాను నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పారిశుద్ధ్య సమస్య ప్రధానంగా వస్తుందని, ఈ నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ప్రసన్న

రాపూరు: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలన్నీ అందాలని ఎంపీపీ ప్రసన్న అన్నారు. రాపూరు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఎన్ రవీంద్రారెడ్డి మాట్లాడుతూ గోనుపల్లి చెరువు తెగిపోయి నాలుగేళ్లు కావస్తుందని, అధికారులు వెంటనే మరమ్మతులు చేయాలని కోరారు. ఎంపీడీఓ అప్పాజీ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మండలంలో శనివారం నుంచి ఆరోగ్య సురక్ష సర్వే జరుగుతుందని, వలంటీర్లు ముందుగా తమ పరిధిలోని గృహాల్లో అనారోగ్యంగా ఉన్నవారిని గుర్తించాలన్నారు. ఈ నెల 30 వ తేదీ నుంచి సచివాలయ పరిధిలో ఆరోగ్యపరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ మాట్లాడుతూ రాపూరులో టీటీడీ కల్యాణ మండపం నిర్మాణానికి మండల సర్వ సభ్యసమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించాలని కోరడంతో దానికి సభ్యులు ఆమోదముద్ర వేశారు. వ్యవసాయ అధికారి సోమసుందరం మాట్లాడుతూ ప్రతి రైతు ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలని, రైతు భరోసా రాని రైతులు సచివాలయాల్లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ ప్రసన్న, పీఏసీఎస్ అధ్యక్షుడు పీ వేణుగోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు పెంచలరెడ్డి, వెంకటస్వామి, తహసీల్దార్ ప్రసాద్ పాల్గొన్నారు.

ముగిసిన క్రీడా పోటీలు



క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న హెచ్ఎం

సూళ్లూరుపేట రూరల్: మండలంలోని కోటపోలూరు జెడ్పీ హైస్కూలులో జరిగిన అండర్-14, అండర్-17 మండల స్థాయి క్రీడా పోటీలు శనివారం ఘనంగా ముగిశాయి. రెండో రోజు పోటీ లను పాఠశాల హెచ్ఎం చంద్రజీత్ ప్రారంభించారు.

సైదాపురంలో..

సైదాపురం: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో రెండో రోజు శనివారం విద్యార్థులకు అండర్-14, అండర్-17విభాగంలో వివిధ క్రీడాపోటీలు నిర్వహించారు. శనివారం ఖోఖో పోటీల్లో గెలుపొందిన తురిమెర్ల విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. హెచ్ఎం నరసింహప్రసాద్, పీడీలు కోటేశ్వరరావు, రమేష్, షబ్బీర్, పెంచలప్రసాద్, శివకుమార్ పాల్గొన్నారు.



ఖోఖో విజేత తురిమెర్ల పాఠశాల జట్టు



నియోజకవర్గ పోటీలకు ఎంపికైన విద్యార్థులతో పీఈటీలు

చిల్లకూరులో..

చిల్లకూరు: మండల స్థాయిలో నాలుగు రోజులుగా జరుగుతున్న క్రీడా పోటీలు శనివారంతో ముగిశాయి. చిల్లకూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన క్రీడా పోటీల్లో అండర్-14, అండర్-17 విభాగాల్లో విజేతలను ఎంపిక చేశారు. దీంతో క్రీడా పోటీలు ముగిసినట్లు ఎంఈఓ సనత్‌కుమార్ తెలిపారు. అనంతరం విజేతలతో పీఈటీలు ముఖాముఖి నిర్వహించారు.

ఇంటింటికీ వైద్య సేవలు



సైదాపురం: సర్వేపై ఆరా తీస్తున్న డీఎంహెచ్ఓ

పెళ్లకూరు: జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలు అందంచేలా చర్యలు చేపడుతున్నట్లు ఎంపీడీఓ సురేష్‌బాబు అన్నారు. శనివారం చెంబేడు, బంగారంపేట, కానూరు సచివాలయాల్లో జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. వైద్యాధికారులు, సిబ్బంది కలిసి ఇంటింటికీ వెళ్లి ఆరోగ్యంపై వ్యక్తిగత సర్వే నిర్వహించి, ప్రతి ఒక్కరికీ వైద్య పరీక్షలు చేసి వ్యాధిగ్రస్తులకు అత్యుత్తమ వైద్యం అందిస్తారని చెప్పారు. ఎంఈఓ శంకరయ్య పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ఓ వరం

సైదాపురం: జగనన్న ఆరోగ్య సురక్ష రోగుల పాలిట వరమని నెల్లూరు డీఎంహెచ్ఓ డాక్టర్ పెంచలయ్య తెలిపారు. మండలంలోని రామసాగరం సచివాలయం పరిధిలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేని శనివారం ఆయన పరిశీలించారు. డీఎంహెచ్ఓ వైద్య సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ఎలా గుర్తిస్తున్నారనే విషయంపై ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. ఆయన వెంట వైద్యులు డాక్టర్ శ్రావణి ఉన్నారు.

పోక్సో కేసులో నిందితుడి అరెస్టు

నాయుడుపేటటౌన్: పట్టణానికి చెందిన 16 ఏళ్ల బాలికకు మాయ మాటలు చెప్పి మోసం చేసిన కేసులో నిందితుడి లోతువానిగుంట కాలనీకి చెందిన ఎం గురువయ్యను శనివారం అరెస్టు చేసినట్లు డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. డీఎస్పీ కథనం మేరకు.. నాయుడుపేటకు చెందిన ఓ బాలిక గత నెల 25 తేదీ నుంచి కనిపించకుండాపోయిందని కుటుంబ సభ్యులు గత నెల 28 తేదీన పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే బాలికకు గురువయ్య అనే యువకుడు మాయ మాటలు చెప్పి, తీసుకెళ్లి మోసం చేసినట్లు గుర్తించిన పోలీసులు, అతడిపై పోక్సో కేసు నమోదు చేశారు. నిందితుడు మల్లాం క్రాస్ రోడ్డు వద్ద ఉన్నట్లు గుర్తించిన పోలీసులు శనివారం అరెస్టు చేశారు. నాయుడుపేట కోర్టులో హాజరుపరిచి, నెల్లూరు జైలుకు రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

మహిళాభ్యున్నతికి కృషి

ఓజిలి: పొదుపు సంఘాల మహిళల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఏపీఎం నిర్మలమ్మ అన్నారు. మండల వెలుగు కార్యాలయంలో పలు మండలాల ఏపీఎం, సీసీ, వీఓఏలకు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐబీ ఏపీఎం డాంగే యాదవ్, ఏపీఎం పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం



సదస్సులో పాల్గొన్న సివిల్‌జడ్జి సంయుక్త

ఓజిలి: విద్యార్థులు చదువుతోపాటుగా చట్టాలపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని నాయుడుపేట సివిల్ జడ్జి సంయుక్త అన్నారు. మండలంలోని వాకాటి వారికండ్రిగలోని ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలలో న్యాయవిజ్ఞాన చైతన్య సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి, ఉన్నతశిఖరాలు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిశోర్, పార్థసారథిరెడ్డి, ప్రిన్సిపల్ రజనీకుమారి, ఎస్ఐ ఆదిలక్ష్మి ఏఎస్ఐ రాధ, సిబ్బంది పెంచలయ్య, సునీల్, అఖిల్ పాల్గొన్నారు.

పథకాలు పేదలకు అందించాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

నాయుడుపేట: పేదలకు సంక్షేమ పథకాలను అందించాల్సిన బాధ్యత అధికారులు, ప్రజా ప్రతినిధులపై ఉందని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. నాయుడుపేట మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. కుల,మత, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు చేరువ చేయాలన్నారు. ఇందులో అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు కీలకంగా వ్యవహరించాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఈనెల 15 నుంచి ప్రారంభం కానుందని చెప్పారు. ఈ సమావేశంలో ఎంపీపీ కురుగుండ్ల ధనలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు కే జ్యోతి, తహసీల్దార్ ఎం రాజేంద్ర, ఎంపీడీఓ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత విషయాలను ప్రభుత్వానికి ఆపాదించొద్దు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బల్లి కళ్యాణచక్రవర్తి

చిల్లకూరు: కొంత మంది తమ వ్యక్తిగత విషయాలను పరిష్కరించుకోలేక ప్రభుత్వం మీద నెపం నెడుతున్నారని, ఇలాంటివి చేయవద్దని ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి హితవు పలికారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ తుపాకుల వెంకటరమణమ్మ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఇటీవల కడివేడు రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూముల్లో కొంత మంది తమదే భూమి అని, సాగుకు సిద్ధపడ్డారని, దీన్ని అధికారులు అడ్డుకుంటే ప్రభుత్వంపై నెపం వేయడం ఏమిటని ప్రశ్నించారు. ఎవరైనా తమ వ్యక్తిగత రెవెన్యూ సమస్యలుంటే వారే పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం పలు అంశాలపై జరిగిన అబివృద్ధిపై సమీక్షించారు. తరువాత ఎమ్మెల్సీకి శాలువ కప్పి సత్కరించారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్‌పర్సన్ ఓ యమునమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు ఎం శీనయ్య, వైస్ ఎంపీపీ పీ చెంగయ్య, పీఏసీఎస్ అధ్యక్షుడు సీ నాగరాజు, పార్టీ మండల కన్వీనర్ ఏ పరంధామరెడ్డి, ఎంపీడీఓ నిర్మలాదేవి, తహసీల్దార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



చిల్లకూరు: మాట్లాడుతున్న సీడీపీఓ



రాపూరులో మాట్లాడుతున్న సీడీపీఓ సునంద

రాపూరు: పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని సీడీపీఓ సునందన పేర్కొన్నారు. రాపూరు కొత్తపేట సెంటర్ అంగన్ వాడీ కేంద్రంలో శనివారం పోషణ్ మహా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్త శ్రీదేవి పాల్గొన్నారు.

బల్లవోలులో..

చిల్లకూరు: బల్లవోలు అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. టీ ఎంఆర్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఐసీడీఎస్ సీడీపీఓ మహబూబీ, సర్పంచ్ మంజులమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ

సూళ్లూరుపేట రూరల్: ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో శనివారం సూళ్లూరుపేట బాలిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎంఈఓ శీనయ్య, హెచ్ఎం శేఖర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

వైభవంగా శ్రీవారి కల్యాణం

రాపూరు: పెంచలకోనలో శనివారం పెనుశిల లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మీ, చెంచులక్ష్మీ కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఉదయం అభిషేకం, సుప్రభాతం, పూలంగిసేవ నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను నిత్య కల్యాణ మండలపంలో కొలువు దీర్చి, విశేషాలంకరణ చేసి, వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా స్వామివారి కల్యాణం నిర్వహించారు. సాయంత్రం ఊంజల్‌సేవ జరిపారు.

24 నుంచి సుబ్రమణ్యేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

వాకాడు(చిట్టమూరు): మల్లాం గ్రామంలో ఉన్న సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 24 నుంచి అక్టోబర్ 6వ తేదీ వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ సీ సాయికుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం నెల్లూరు సీఎంఆర్ షాపింగ్ మాల్ అధినేత ఎం శ్రీనివాసరావు దాతృత్వంతో అందజేసిన బ్రహ్మోత్సవాల ఆహ్వానఫ్లెక్సీలు, కరపత్రాలు, ప్రసాదం సంచులు, పార్కింగ్ క్యూలైన్ బోర్డులు, ఇతర పూజా సామగ్రిని షాపింగ్‌మాల్ మేనేజర్ వాసు చేతుల మీదుగా ఆలయానికి అందజేశారు.

పర్యావరణాన్ని కాపాడుకోవాలి

చిల్లకూరు: పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని వల్లిపేడు జెడ్పీ హైస్కూలు హెచ్ఎం మధుకర్ అన్నారు. మండలంలోని వల్లిపేడు పాఠశాలలో శనివారం ఓజోన్ డే సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

సముద్రంలో వ్యర్థాలు వేయవద్దు

వాకాడు: సముద్రంలో ఎలాంటి వ్యర్థాలు వేయవద్దని, తీరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జెడ్పీటీసీ సభ్యుడు ఆర్ రామకృష్ణ అన్నారు. అంతర్జాతీయ తీర ప్రాంత దినోత్సవం సందర్భంగా శనివారం ఇన్‌కాయిస్ ఆధ్వర్యంలో మత్స్యశాఖ అధికారులు, విద్యార్థులు, వలంటీర్లు, ప్రజాప్రతినిధులు మండలంలోని తూపిలిపాళెం బీచ్‌లో స్వచ్ఛసాగర్, సురక్షిత సాగర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీచ్‌లోని వ్యర్థాలు తొలగించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకటరమణయ్య, మత్స్యశాఖ ఏడీ రాజేష్, ఎఫ్‌డీఓ రెడ్డినాయక్, ఎం కిరణ్‌రెడ్డి, కె వెంకటేశ్వర్లు, రాఘవేంద్రరెడ్డి, పోలయ్య పాల్గొన్నారు.